వచన

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయము,

విభాగము ....

విభాగ సంఖ్య ....

భూమిక.

ఈగ్రంథము శ్రీకృష్ణదేవరాయ లొనరించిన యాముక్తమాల్యదయందలి రాజనీతిప్రకారము బని గ్రంథకర్త పీఠికవలనఁ దెలియ నగును. నీతిబోధకములగు గీతములు, చరిత్రములు, నవలలు, కథలు, మున్నగునవి ప్రకటించుటయే కాక నీతిశాస్త్రము, అర్థశాస్త్రము మున్నగు ప్రాచీనరాజనీతి, దండనీతి, గ్రంథములుకూడఁ బ్రకటించి ప్రాచీనహిందూదేశ చరిత్రరచనకు సాయపడుట యవసరమైనపనియే యై యున్నది. శుక్రనీతిసారాదిగ్రంథములు మనపూర్వులెట్లు దేశములఁ బరిపాలించిరో, దేశమునకుఁ, బ్రజలకు, రాజునకు, నెట్టిసంబంధముగల చట్టము లుండెడివో వివరముగఁ దెలుపుచున్నవి. ఇట్లే యాంధ్రభాషయందుఁ బరభాషలయందున్న యపూర్వగ్రంథములఁ గాని, ప్రజల కందఱకుఁ దెలియునులభవచనగ్రంథములఁ గాని, వ్రాసి ప్రకటించుటకుఁ బ్రయత్నింతుము. గ్రంథము చిన్నదైనను, విషయ మాంధ్రప్రబంధములోనిదైనను, శ్రీరాయలవారియందలిగౌరవముచేతను విషయగౌరవముచేత నిది ప్రథానగ్రంథముగఁ బ్రకటించితిమి. ముందుముందుకామందకీ యాదిగ్రంథములు భాషాంతరీకరణము లొనరించి మాచందాదారులకు సమర్పింపఁజూతుము. ఇట్లే శాంతిపర్వాంతర్గతభీష్మనీతి యశా

జనిత్రిసాకరము''ని ప్రకటింప నిష్టముకలదు. మాపాఠకుల కావి
యములను, మేము చేయఁబోవుపనులను, ముందు తెలియఁ
యుచుండుము.

చెలికాని లచ్చారావు.
సంపాదకుఁడు.

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయము

విభాగము ....

విభా ... ప్రి. ది క్రో... ....



ఇది శ్రీకర్ణాటాంధ్రకవిరాజ్యపట్టభద్రుఁడై, యీభూలోకమున నాచంద్రతారకముగఁ జిరస్మరణీయుఁడైనశ్రీకృష్ణదేవమహారాయఁ డొనరించిన యాముక్తమాల్యదా నామాంతరము గలవిష్ణుచిత్తీయప్రబంధమునందు నాల్గవయాశ్వాసమున యామునాచార్యుఁడు, విరాగమునొంది తనయునికిఁ బట్టముకట్టుచు బోధించినరాజనీతిప్రకారంబు. పద్యరూపమున నుండినరాజాధిరాజగురాయ లొనరించినరాజనీతిప్రకార మాంధ్రులకు నారికేళపాకకావ్యమునఁ బడియున్నది యింతకవేఱుగ రుచిమాపఁ దలంచి యిట్లొనర్చితిని.

ప్రాచీనరాజనీతిగ్రంథములు కొన్ని సంస్కృతభాషలో నున్నవి. భారతము, శుక్రనీతిసారము, కామందకీయము, పంచతంత్రమున్నగుగ్రంథముల యందనేకవిధముల నార్యులనాగరికత యభివృద్ధినొందినట్లు ప్రబలనిదర్శనములున్న రాజనీతిగ్రంథములున్నవి. అవి చాలవఱకు మనభాషలోనికిఁ బరివర్తింపఁబడియే యున్నవి. ఇంక నున్నవి మనము భాషాంతరీకరించుకొనవలసి యున్నది. సుమతిశతకాది స్వతంత్రగ్రంథము లరుదుగ నున్నవి!

రాయలొనరించిన యీరాజనీతి సుమారెనుబదిపద్యములలో నున్నది. ఇయ్యంతయు రాయలస్వానుభవ మని కొందఱువిద్యాధికు లభిప్రాయపడియున్నారు. అందు ముఖ్యముగఁ గొన్నిభాగముల శ్రీరాయలసత్యకవిత్వ, సత్యగ్రంథకర్తృత్వముల నిరూపించిన శ్రీగాడిచర్ల హరిసర్వోత్తమరావు ఎం. ఏ. గారు తమ *"Neglected Emperor poet" అనుగ్రంథమున నిట్లు వ్రాసియున్నారు.

Kistnadevaraya was a king of great ability hd his views on politics proceed form practical xperience in that sphere × × ×

* See "Acritical essay on Kistnadevaraya's uktamalyada" P. P. 76 & 78.

(2) the rest of Kristnaraya's advice is full of practical hints and information most important for a reigning prince." అనువిధంబగు వాక్యములును రాయలరాజనీతిపై శ్రీ వారిసర్వోత్తమరావుపంతులవారియభిప్రాయముల కాదర్శములయి యున్నవి. దీనినిబట్టి శ్రీపంతులవారి రాజనీతియంతయు రాయలనుభవమువలన వ్రాసినద నియే యభిప్రాయమైనట్లు తెలియుచున్నది.

ఇఁక నాముక్తమాల్యదాపీఠికయందు విమర్శన మొనరించి, యాకావ్యమున కు మెఱుఁగుఁబెట్టి శ్రీరాయలగ్రంథకర్తృత్వమును నిరూపించినశ్రీ పూడేపల్లి వేంకటరమణాచార్యులవా రనుప్రసిద్ధసంస్కృతపండితులు వ్రాసినది.

*" యామునాచార్యుఁడు కుమారున కుపదేశించిననీతి:- ఈనీతినిబట్టి విమర్శింపగా రాజ్యపాలనానుభవమందుఁ బండినబుద్ధిగలరాజన్యుఁ డిట్లు వ్రాయఁగలుగునుగాని, కేవలగ్రంథాధ్యయనమువలన నీతిశాస్త్రమందుఁ బాండిత్యము సంపాదించినబ్రాహ్మణపండితుఁ డిట్లు వ్రాయఁజాలఁడనియు, దీనిచే నీగ్రంథకర్త రాజ్యపాలనమం దారితేరినక్షత్రియుఁడనియు నిస్సంశయముగఁ జెప్పవచ్చును."

ఇంతవఱకు నీగ్రంథమును విమర్శించినవిద్వాంసులయభిప్రాయము లిట్లున్నవి. వీనియందలి సత్యాసత్యములఁబరికించుటవలన స్థిరపడుచున్నదేమ. ఈసందర్భమున పైవిద్యాధికుల కొకమనవి! ఆముక్తమాల్యదాగ్రంథకర్తృత్వమునశ్రీరాయలకుఁదప్పయితరులకుఁబ్రమేయముకలుగఁజేయుటయందుఁగోరికకలవారినికాని, శ్రీరాయలవారురాజనీతిపరుఁడుకాఁడనికాని,యనువారిని ఖండించుటయం దీపంక్తుల లిఖియించినయాతఁడు ప్రప్రథముఁడై నిలువఁబడును. అందావంతయుఁ బైవిమర్శకులయభిప్రాయములనుండి వేఱుపడునాఁడు కాఁడు! కాని (1) ఈరాజనీతి రాయలయనుభవమువలనవ్రాసినదా? (2) పూర్వగ్రంథములఁ జదివి యార్జించినదా? (3) లేక నీతిశాస్త్ర మభ్యసించినపిమ్మట (లేక

* 1914 సంగమున వావిళ్ళ రామస్వామిశాస్త్రులు & సన్సువారు ప్రకటించిన పాల్గుణసూక్తికి LXIV పుటచూడుఁడు.

పతించినపిన్నహ్మృతి)నను ఛననున పరిపఠించినవి పోల్చి, చేర్చి, మార్చి, వ్రాసిన వ్రాతలు పెబ్బూరుప్రశ్నములు నానాంమ కొని స్థిరపఱచుకొనుట న్యాయమని తలంచి యీపనికిఁ బూనుకొంటిని. సత్యపత్రికల వారు పనికొనాలదుననుం సైపంచిరులు నా యీ కృతజ్ఞ మపచారముగ నెంచకుందురు గాక! యని కోరుచున్నాను.

శ్రీరాయలవారి రచియగు రాజనీతియందుఁ జాలభాగము ప్రాచీనరాజనీతి గ్రంథములనుండి సేకరించినట్లు నాకుఁ గానవచ్చుచున్నది. అందుల కొకటి రెండు దాహరణములఁ జూపెద.

(1) ఆముక్తమాల్యద 4వ యాశ్వాసము 210 పద్యము. ఇది (భారత శాంతిపర్వమునందలి నాడీజంఘునిచరిత్రమునుండి తీసిననీతి.)

(2) డిటో. " " 205 (ఇది శాంతిపర్వము 2 ఆశ్వాసము, 170 మొదలం చూడుఁడు!)

(3) ఆముక్తమాల్యద " 233 శాంతి 2. 186, 187.

(4) డిటో. " " 238 శుక్రనీతిసారము. శ్రీమల్లా యశాస్త్రిలవారి ఆంధ్రీకరణము. 14వ పుట.

(5) డిటో. " 278 శాంతి 4. 368ప.

(6) డిటో. " 261 శుక్రనీతి 129 పుట.

(7) ఆము॥ 271 చాణక్యనీతియందికాలవిభాగముకలదు, శుక్రనీతిసారమునందున్నది.

(8) ఇంకను జెక్కులిట్లే స్వల్పభేదము లున్నవి మానితిని.

ఇట్లే కొంచెము భేదములతోఁ జాలభాగము—చాలభాగ మననేల?—ఏసదియుదుపదిపద్యములయందుఁ జూసినయభిప్రాయభేదములో తప్ప తక్కినవన్నియు నితరగ్రంథములయందు యున్నవాని కెందుకే భేదములేదు! పరివర్తనము లేదు! దీని వలన మనము గ్రహింపవలసినదేమనఁగా! శ్రీరాయలవారు సంస్కృతవాఙ్మయమునందున్న నీతిశాస్త్రగ్రంథము లన్నియుఁ బఠించి, యాచరించి, యందుఁ దాను కనుఁగొనినసూతనవిషయముల ననుభవములఁ జేర్చి, పైఁజెప్పినమూడవిధములఁ నీనీతి వ్రాసెనని తెలంపవలసి యున్నది. కొన్నివిషయములు బహుస్వల్ప

కూఁగ నున్న నపూర్వములును, మేధావంతములు నైయున్నవి. కొన్ని శ్రీరాయలవారియనుభవములే యై యుండును! ఏమైన నాంధ్రసోదరులీభాగము విపులముగఁ జదివి లాభము నొందుదురను నాసచే నిది యిట్లు గద్యరూపమున వ్రాసి ప్రకటించితిని. ఇందుభారతాదులవలెనే బ్రాహ్మణులయం దాధిక్యముంచినను, మంత్రిత్వాదులు (స్వపూర్వతగల) బ్రాహ్మణులకే యిమ్మని భారతాదులు చెప్పుటకుఁ గలకారణము లిందు దాఁపక తెలియఁజెప్పఁబడినవి. రాయలకాలము నాఁటికిఁ గూడఁ బ్రజలపై బ్రాహ్మణాధికారము నిరంకుశమై యుండె! అందువలననే రాజు స్వప్రయోజనమునకు వారల గౌరవింపవలసివచ్చెను. పైఁగ బ్రాహ్మణుఁడు బుద్ధిశాలి!

ఇందు 6వ పుటలోనున్న "ఆపాలయన్నము నేభుజించువారయ్యు" అనువాక్యమువలన రాయలకాలమున "పాలయన్నము" యిప్పటిగంజియన్నమువలె నధికసులభలభ్యమని తెలియఁజేయుచున్నది. రాయలరాజనీతికిని, చరిత్రమునకును గలసమన్వయమును విచారించుట విమర్శకునిపని.

శ్రీరాయలవారిపదములకూర్పు జటిలము నపూర్వము నగుట, నీమహాకావ్యము నాంధ్రు లంతగా వాడకున్నారు. ఆముక్తమాల్యదయందలి స్వభావోక్తులును, రాయలవారియద్భుతకవితాశక్తియుఁ బరిశీలింపఁ గుతూహలమొదవించుట కీవచనము కారణము కాఁగలిగినచో నీగ్రంథకర్తపని వ్యర్థముకాదు. రాయలవారిపదములకూర్పు సొగసుఁగాని, విషయవివేకానుసరణిఁగూర్చిన యౌచిత్యముకాని కలచోట్ల నేనంతగా మార్పక కేవలము పద్యమును వాక్యధోరణిగ మార్చుచు వచ్చితిని. కొన్నిచోట్ల గ్రంథమూలవస్తువునకనుగుణ్యముగ శబ్దజాలము నెఱుఁగఁగోరువిద్యార్థుల కుపయోగపడునట్లు పర్యాయపదములు పెక్కులు వాడితిని. మిక్కిలికొలఁదికాలములో నొనరించినయీకార్యమునం దున్నలోపములఁ గాని, యభిప్రాయభేదములఁ గాని యెఱిఁగించు విద్యాధికుల పకారణలేఖలకనేకవందనము లొనరించెదను.

ఇట్లు,

వంగూరి సుబ్బారావు.

గ్రంథకర్త.

పిఠాపురము.

1-1-16.

రాజపాలనానీతి.



ఱేఁడు దేశమయమునందున విసుఁగుకొనక ప్రజారక్షణతత్పరుఁడై యుండవలయును. ఆపదలనొందినవారి మొఱ్ఱ నాలకించి రక్షింపుచుండవలయును. దుర్మార్గులపైఁ గార్యభారము నుంపరాదు. రాష్ట్రాభివృద్ధి నొందించు రాజువృద్ధినొందవలయునని ప్రజలు కోరుచుందురు కావున నందువలన లాభ మేమని రాజు నిరసింపక ప్రజలయభివృద్ధికిఁ బాటుపడుట లెస్స. అందువలన బ్రాహ్మణాది ప్రజలహృదయవాసి యగుభగవంతుఁడు వారి లోకముఖప్రయోక్తి ననుసరించి రాజునకు మేలు సేయు. వనచరులును, (నాగరికతాశూన్యులునగు) గొల్ల, చెంచు, బోయవారిదిక్కుఁ గూడ సంపకోల, నూలుపోగుల †నాన చెల్లుచుండును గావున రాజు తనదేశమునందుఁ దనయాజ్ఞ కెల్లవారును దల్లడిల్లునట్లొనర్పవలయును. దుర్గాధిపత్యము నాప్తులయినద్విజవర్గమునకే యీయవలయును ఆదుర్గాధిపతి యెట్టిరాజు దండెత్తి వచ్చినను భయము చెందని (సాధనసైన్యసమయుక్తుఁడును) కొలఁది కాని వాఁడును నై యుండవలెను. మొదటఁ బెద్దయధికారాదులవలన వృద్ధికిఁ దెచ్చి యాతని కుచితగౌరవ మీకున్న నాతఁడు

† చోరులిచ్చునానవాలు. అంపకట్టి, నూలుపోగులఁజూచి యితరచోరులాముద్రికలవానిని ముట్టరు.

దనతొల్లింటిహీనస్థితికిఁ బోల్చుకొని సంతసించి సైరింపలేఁడు కావున సమ్రాట్టు వానివదవడిగుణములఁ దెలిసికొనుచుఁ గ్రిమాభివృద్ధి నొందిన (దయాగౌరవములఁ) జూచుచు నాతనివలనఁ బనులఁ గొనుచుండునది. హీనకులము (Low Family) వానిని, అనాగరికు లగుశబరాదులపల్లెల జీవించువానిని, అపండితుని, పిరికివానిని, అసత్యవాదిని, ‡ఆతతాయిని, (ద్రోహచింతకలవానిని) అపవాదభీతి నొందనివానిని, విదేశజుని, ధర్మశూన్యుని, బ్రాహ్మణుఁ డైన నుద్యోగాదు లిచ్చి రాజు పోషింపఁ జేరఁదీయఁ జనదు. సదాచారానువృత్తిభ్రష్ట మయిన పట్టణములయందుఁ బెరిఁగినబ్రాహ్మణులను జేరఁదీసినరాజు చెడును. పూర్వము తన్నుఁ గాపాడినకొంగ నొకపూఁటకడుపుఁ గక్కుఱితికొక బ్రాహ్మణుఁడు జంపి తినె. § కావున దుష్టబ్రాహ్మణసంరక్షణసంసర్గమున రాజు చెడును.

పండితుఁ డైనవాఁడును, అధర్మభీరువును, రాజనీతిపరిజ్ఞాతయు, డెబ్బదివత్సరములకు లోను నేబదికిఁ బైఁబడ్డవాఁడును రోగహీనుఁడును, మంత్రికులములోనివాఁడును, మదహీనుఁడును రాజప్రార్థనము మన్నించువాఁడును నైనవిప్రుఁ డమాత్యుఁ డైన

‡అగ్నిదో గరదశ్చైవ శస్త్రపాణి ర్ధనాపహః క్షేత్రదారాపహర్తాచ షడేతే ఆతతాయినః॥

§(శాంతిపర్వము, తృతీయాశ్వాసము, 472 పద్యాదిగ నున్న నాడీజంఘుని చరిత్రముఁ జదివి కనుఁగొనునది.

*రాజ్యాంగము లభివృద్ధి నొందుట కొక్కఁపూట చాలును గావున ఁజే డట్టిమంత్రిని నియమించుటయం దధికభద్రముగఁ బ్రవర్తిం చునది.

అట్టిమంత్రివర్గము దుర్లభ మైనయెడ రాజు స్వతంత్రుఁ డై సేనాస్థబలమున నీతిశాస్త్రపరుఁ డై స్వబుద్ధిచే రాజ్యపరిపా లన మొనరించుట సేమంబు. అట్లుకానియెడ గుమ్మడికాయ యంతముత్యఁ మమూల్యమయ్యు ధారణమునఁ బీడాకర మైన ట్లు) పైన జూపినగుణములు లేనిమంత్రిని బెట్టుకొనుజేఁ డా స్వవశుఁడు కాని మంత్రిచేతఁ జిక్కి చిక్కులు పడవలసినవాఁ డగును.

(ఒక్కఁడు చేయఁదగినపనికిఁ బెక్కుమందియుద్యోగుల రాజు నిల్పఁదగదు.) అట్లు నిల్పవలసిన కార్యమైనచో వార న్యోన్యము మిత్రులైనవారిని నిల్పినఁ గార్యము ఫలించును. అట్లని తగ్గించి కొలఁదిమందినే నేమించినఁ గార్యము కతినసా ధ్య మగును. ఎక్కువమంది యైన సుసాధ్యమగును.

కేవలము ధనమువలన నన్నిపనులును సఫలములు కా వు గాన (రాజు ధనము కలదు మన కేమని గర్వించి యుండక) ఆస్థగల్గి పలువురుప్రభులు సాయపడి పనిచేయున ట్లొనరించు కొనవలయును. ప్రభున్స్వాధీనము చేసికొనుట కౌదార్యవృ త్తియు, అక్రౌర్యబుద్ధియు, సత్యప్రవర్తనమును సాధనములుగఁ

*స్వామ్యమాత్యసుహృత్కోశ రాష్ట్రదుర్గబలానిచ రాజ్యాంగాని

కోరికొని (ప్రజారాజు సుఖియగు.)

మూలబలసాధనాదికములు సంపూర్ణముగ నుండియు, అశ్వ గజాదిసాధనము లుండియుఁ, దగినమనుష్యులు లేకపోవుటవల న రాజ్యములు కృశించి పరరాజుల కొదిగియుండిన రాష్ట్రము లనేకము లుండుటఁ జెవులార వినుచున్న (తగినమనుష్యులఁ బె ట్టుకొనక యుపేక్షించిన ఱేఁడు కీడుఁ జెందును.)

క్షత్రియశూద్రాదులు (బ్రాహ్మణమంత్రి) యని గౌరవ ముతో నమస్కరింతు రనియైనను, ప్రభువులఁ గొలిచి జీవించు (వృ త్తిగల) బ్రాహ్మణజీవితము తెలిసియైనను, కష్టములు వచ్చిన నోర్చి సహించును గావునను, శాస్త్రవిధముల బ్రాహ్మణుని బ్రభు ని (అమాత్యాదియుద్యోగిని) జేయుటఁ బతికి హితము.

ధనము రాఁబట్టుటయందు నేర్పుగలవానికి దేవాలయాదు లపై నధికారము నివ్వఁగూడదు. ఇట్లిచ్చినయెడలఁ దా నుద్యో గము చేయుదేశములయందు రానిధనము నా దేవాలయాదాయ మార్గములఁ బూరించి ఱేనిభాండాగారమున కొంతఁడు చేర్చు ను. అట్టిధనము రాజున కభోజ్యము. కావున సద్బ్రాహ్మణులు దే వాలయాదులపై నితరయధికారముల నీయక యొక్కని వేఱుగ నియమింపవలెను. కష్టరీతిచేఁ గొంచమైన సాధన మనుభ వించినను వాఁడే భరించును.

అనాథాదులచేఁ దనసీమం జేసికొని యందలి వృక్షకం టకాదులఁ ద్రవ్వి చేను మెత్తఁబఱచుకొని సస్యసమృద్ధముగఁ జే

సికొని సుఖించుకర్షకులింబోలె రాజు శత్రువులతోఁ గపటమైత్రి యైన నెఱపియో, దుర్గబలమునఁ గైవసము చేసికొనియో, పరునివలన మోసఁగగునని భీతిలేక యుండి, యస్వామికులలోఁగల క్షుద్రశత్రునిర్మూలన మొనరించునది.

రాజు కొండెకాండ్రనేని పదివిధములఁ బరిశోధనఁ జేయవది మొదలే విడువఁదగను. వాఁడు మృషావాది యయ్యెనేని వాని నొకపక్షమునకుఁ బరాభూతుండు గాకుండ విడుచునది.

దుర్గము మగునరణ్యములఁ గాపురముండి రాష్ట్రోపద్రవకరములగు నెఱుకులు మున్నగుజాతులు వసించుభూములపై విదేశములనుండి చెడి వచ్చినప్రభువుల మనోవృత్తికై వశముచేసి వారి నట నిల్పునది. అందువలన నొండొరులం దాఁకునప్పుడో నెఱుకులు కాని, పరదేశజులు కాని నాశన మైనయెడల నష్టము లేకపోవుటయే కాక యాటవికజాతులు నశించినయెడల దేనికి శుభంబైనఁగూడఁగావచ్చును.

మఱియు నయ్యాటవికులబలంబు లడవులఁ గూడుకొని వృద్ధియయ్యెనా మండలాధిపతికిఁ బ్రజాపీడ తగ్గను. (వా రెల్లప్పుడు తిరుగఁబడి రాజునకు శ్రమ కలిగింతురు.)

ఎవ్విధమునననయిన వారల బెదరు వాఁపి వారలఁ జేకూర్చుకొనుట లెస్స. వారల కవిశ్వాసంబును, విశ్వాసంబును, నలుకయు, ప్రీతియు, నతివైరంబును, నత్యనుకూలంబును, నల్పులగుట నల్పంబున నగు; శ్లోకము:—

భిల్లుఁడు విల్లును ధరించి పోవుచుండ మఱియొక భిల్లుఁడాతనియింటికి విందునకుఁ బిలిచి దుర్గంధాన్నమును బెట్టఁ గుడుచుచు నాయతిథి యాయింట జానకితాత్రిల్లి చేయుచుఁ గుడుచు బెట్టుచున్నతాటిపొరటలను జూచి మాంస మనుకొని, "చూచితివా! విందునకుఁ బిలిచియు. మాంస మీలోభివాఁడు నాకుఁ బెట్టఁడని కినిసి యుండ నాతని సాగనంపుట కావిందునకుఁ బిలిచిన గృహస్థుఁడు కొంతదూరము వచ్చి "ప్రొయ్యిమీఁది తాటినార చెడిపోవును; పోవుదు" నన "నయ్యో! యది మాంసము కాదా" యని చెప్పనొచ్చిన స్నేహితునికి సెలవొసంగి పంపెను. (నీచులకు స్వల్పవిషయమునుబట్టియే మిత్రామిత్రభావము లొదవును.)

ఆపాలయన్నమునే భక్షించువారయ్యు వారు నిజమాడి తప్పరు. స్వల్పనేరమునకైన నలుగుదురు. కార్యలాఘవాలాఘవముననుసరించి మనోవృత్తులు మాఱని వెఱ్ఱివారు కదా యాటవికులు.

సత్యమువలన నాటవికులతో స్నేహమును, దూతను సన్మానించుటవలన శత్రురాజుతో నైన సఖ్యమును, కాల్బలమునకు సకాలమున వేతనము లొసంగుటవలన సద్భావమును, సబహుకృతుల నొనర్చిన నాశ్వికసైన్యవిశ్వాసమును, ఱేఁడు పొందఁగలఁడు.

మంచిగుఱ్ఱములను యేనుఁగులను ఱేఁడు వాజిశాలయం

దుండి పాలింపనుండవలెను. వాని నాప్తుఁ డైన సుభటుఁ డైన సేవ చేయఁదగును; కాని దౌర్బల్యము ప్రసరింపఁ జనదు.

ఎవ్వఁడైన నొకకార్యగతి నెఱిఁగి చెప్పినప్పుడాతని ప్రతి కక్షి యాతనిపైఁ గోపించుటకు కారణమగు నాతనిమాటల ఖండించును. ఏఁడు సభయందు దివ్యపరను గాదనక సభ విడిచినపిమ్మట సుఖాలోచనము చెప్పినప్రథమముఁ డెన్నినది చేయ శుభంబగు.

వెలుపలిశత్రువులను జూచి రాజ్యమునంకలివిత్తుదరి శత్రువులను కూడఁగట్టుకొని వృద్ధిచేసి, దుష్టమంత్రులు రాజును చిక్కులపాలుజేసి వైనశముచేసికొని పనులాలసించి తామే దిక్కుగాఁ బరివర్తింపఁ బ్రయత్నింతురు (కావున నట్టిమంత్రులులేకుండఁ జూచుకొనునది.)

ఆత్మవశులకు వలసినదాని నిప్పించుచుఁ, గానివారికిఁ దప్పించుచు, యిప్పించెదమని చెప్పి తప్పింతురు. రా జట్టివాఁడ నెప్పువాఁ డని పరులకుఁ దోఁపఁజేసి వేయిమంది చెప్పినను వారికి మరల సమ్మతము పుట్టకుండఁ జేరకుండఁ జేయుదురు. (దుష్ట మంత్రులు)

ఉదరాగ్ని కఫాదిదోషములచే మందగించి స్వాస్థ్యహీనుఁ డైనవానికి బయటిమందులు వేసి రోగనిర్మూలన మొనరించునట్టుల నట్టివారిమద ముడుపునట్టిప్రజ్ఞానిధులఁ బరుల నియమించునది.

వారిని మించి ప్రీతిసేయువిధ మెట్లనిన:—

ధనదానములను హాయుమదసమ్మానాలాపములచే బలవంతుఁ డైన శత్రువు పండితుఁడై, శూరుఁడై, ప్రజ్ఞావంతుఁడైనను బ్రీతి కార మొనరింపలేకుండవలయునా?

తనభోజనమునం దొకముద్ద తగ్గినయెడఁ బతిని నిందించుచుఁ జూచువారే కాని దానికి మిత్రులుండరు. అట్టివారి గోష్ఠి వి డువఁగూడదు తగినట్లు ప్రవర్తించుచు నయముఁ జూపుచుఁ బ్రీ తి కడుమెలఁకువతో నెవ్వరి నమ్మకయె (నవర్తింపుట శ్రే) యంబు

ఏదేని యొకకార్యమున దేవగింపకఁ శత్రుద్వాళిగ్య గోచర శక్యాశక్యకృత్యములఁ బరిశీలింపవలయును. అన్నికార్యములను బరి శీలింపఁ గష్టమగుట రాజు స్థాలీపులాకన్యాయము ననుసరించి పరిశీలింపవలయును. పాంచాలుండు మారణహోమమున కగ్నిగోష్ఠు లఁజూపి, యొకమునీంద్రుని వేఁడ నాతఁ డాహింసఁ గంగీకరింపక "హో! ద్రుపదుఁడా! అపవిత్రస్థలమునఁ బడినఫలమును నే నేదఁగిం ప; నాయన్నదానిని బరిగ్రహించినాఁడు. అతఁ డీహోమమును నీ యనంగీకరింపవచ్చును. పోయి యడుగుము" అని చెప్పెను. కా వున నొకకార్యమునుబట్టి మనుజునినడవడిని బరిశీలించి వానిస్వ భావము నెఱిఁగి సమ్యగ్యుచితవిధమున నియోగింపవలెను.

ఆపన్నసమయమునఁ గీడుచేయఁ దలఁచినవాఁడని యెఱిఁగి చేఁజిక్కినశత్రువునైన రాజు హింసింపవలదు. వానినంపద వ

రించుట కష్టంబు. కోటలుపాడినచో నేమిచేయఁగలుగును? పై నియుఁ జేయఁదగినశత్రువును సత్ప్రభుఁడు కావున హింసింపఁడ ని విశ్వసించును. ఆవిశ్వాసమును వమ్ముచేయు సత్సమ్రాట్టున కుచితంబు కాదు.

దేశవైశాల్యము ధనాగమమునకుఁ గారణ మగుట రా జా భూమి నెక్కువగ సంపాదించునది. కొలఁదియైనయెడఁ జెరు వులు, కాలువలు, త్రవ్వించి పేదరైతులకు ధనరూపవస్తురూప శుల్కములఁ దగ్గించి వారిని వృద్ధిచేసినయెడ స్వధర్మములు పెరిఁ గి రాజు సుఖించును.

ప్రజలు నొచ్చి దేశమును విడిచిపోవుచుండఁ బలుపక్క వారిపశుధాన్యాదికముల నమ్ముటయు, వారిగృహముల వేలములు పంటకట్టింపుకుఁ బనికివచ్చునని, యుద్ధభూమియందలిజంబుకముభా తి పీనుఁగోసముచూచుచుండువారి గలవానికి సప్తద్వీపవతీతభూచక్ర మి చ్చినను సమృద్ధి దౌర్భాగ్యంబగు.

సమార్జిత రాజ్యాదాయంబును జతుర్భాగము లొనరించి త్యాగభోగంబుల కొకపాలును, చతురంగబలరక్షణార్థ మిరువా లును, ధనాగారము నింపుట కొక(Reserve fund.)కపాలును వ్య యము నొనర్పవలెను. చారముఖంబున వైరిరాజులను సచివాదిస్వప క్షజనులను, బరిశీలించుకొనుచు ధరణీనాథుఁడు తనదేశమునం దలిదొంగల నాశనమొనరించుచుండునది.

తలవరులను బట్టితెచ్చినదొంగల రాజు సత్వరము విచా

రించి శిక్షింపవలెను. ఆలసించి యూపదింగి పాదివోప సూరిపసముద్ర పెద్దకోమటిశెట్టి కొడుకు నరిపడు దేహపుష్టి కలవాడగు నడం పించినయొక రాజువలె రాజు దండమున సత్ప్రవహించిన సత్కీర్తి భాజనుండగుట సిద్ధంబు.

స్వశక్తివలన విషయంబుల నాలుగుపాళ్లగా మూడు... ఱుఁగుచుఁ, దెలియకుండ దాఁచిన పరవిషయమును లోకజ్ఞులౌట నాప్తులవలనఁ దెలిసికొనుచుఁ, బరిపాలన మొనరించునది. నిరాగ్రహుఁడైనచోఁ దనకు విపత్తులు లేనివాఁడై, కుటిల దండమునకు లోనుగాకయే చిరకాలము రాజు రాజ్యమొనరింపఁ గలుగును.

వృక్షాగ్రమున నొకకంట నిద్రించుచు రెండవకంట జాగరమొనరించు భల్లూకంబువగిది మహీపాలుండు రాజ్యభోగము లనుభవించునెడ బాహ్యాంతరశత్రువులపై నొకకన్నిడి యుండ మేలగు.

నశింపని † పక్షపాతముచేత నేఁడు ఘనగ్రామాది కముల భిక్షుజటాధరాదికుల కీయ నగత్యము లేదు. ఆ శ్రిచ్చిన సుబ్బి వాడు తమతమ వృత్తినియమములు వీటఁబుచ్చినవారు. అందువలనఁ గజవులు, రోగములు, బాలారిష్టాదులు పెక్కగు. కావున మహీధవుండు వారియెడ మిక్కిలి భక్తియుక్తుఁగ...

† విద్యాపక్షపాతముచేత, వేదాంతపక్షపాతముచేతనైనకూడ నన్వయింపనగునని కొందఱుమతము.

దయుంచినం జాలు. ఆ స్త్రీయుసంపన్న వారికిఁ గలుగు (సన్న్యాసుల శిష్యులు) పేని కేయమునుచు నూర్ధ్వంజాలవు. ఈవిషయమున రాజు నిర్భయుండై యుండునది.

రాజు చంపఁదగిన పరిజనవిస్తరములను మూఢుమాత్రులైన విరియూర్వఁదగు. పిడిచిన యెడ తేని కప్పని చెడు గ గుణనువారలఁ బట్టుటకు బంధించుటకును దండనీతియే శరణ్యము కదా! రాజు తాను మహాసారుఁడయ్యుఁ బరవీరాలాపముల విని యోర్వఁదగును. ఆ స్త్రీసర్పుటవలన నాఁపిరు లున్నను. పృథ్వియందుఁ దనపరాక్రమము గను బ్రదర్శించుట తనతో నీడువచ్చువారలయందఁ గానలయు. (అనఁగా తనతో నీడు రానిభటాదిపీరాలాపము లాలేఁదు విని సహించుటయు క్షమ.)

సముద్రతీరపూర్వంపలి (రేవు) పట్టణములయందు గుఱ్ఱములు, ఏనుఁగులు, రత్నచందనమౌక్తికసముదాయమును, విరివిగ వచ్చునట్లును, వస్త్రకార్పాసవృద్ధి యగునట్లును, జేసి రాజు పాలింపనగు. వర్షబాధచేతను, రోగపీడను, అలసటను డస్సి చేరుదేశాంతరవాసు లగువారిని బరిభూఁడానూజాత్యోచిత సనుసరించి రక్షింపవలయును. తోఁటలను, పశువులమందలను, గనులను, మిత్రులయినవారినే చూడఁబంపుట రాజున కుచితంబు.

లక్ష్యసిద్ధి కుమరుపటుకు బాణము విడువనివిలుకానింబోలె సమయము వచ్చువఱకు నపరాధిపై రోషము విడిచి యదను వేచి కొంపఁగలరాజు సుఖించు.

వెనుకవచ్చునరజనీటికై వేచియుండి (ఆమపిండమునకు జ
లంబులంబోలె సమ్రాట్టు వైరిదేశమును సులువుగ [illegible])
యాత్రము చేయుచుం బోయి, తనకాళ్ళులాదిసామాన్య [illegible]
న్యము చేరి బలవంతమైనకోటంది [illegible]
యుంబలెం బ్రయాణమొనర్చుచుండునది. ఎదిరి బలహీనుండగు
చో వాండొనర్చుపూజాదుల గ్రహించి మన్నించును. [illegible]
త్రుండని చారులవలనం దెలిసికొనినయెడల మన్నింప [illegible]
రించి విజితునింజేయంబోలు.

తనరాజ్యమునందలి ప్రజలు నొచ్చునట్లు పన్నులను స్వీ
కరించుటయు, పండలతో నాలోచనమొనగించుచుండుటయు,
శత్రువులు బలమునన్నాక్రమించిన తనభూమియుండానం [illegible]
చ్చి సంధిచేసికొనుచుండుటయు, (ననునీమూలమున రాజకోశముల
గు.) భేదోపాయముచే నిపిమూలమును శత్రురాజయుండుసంధినట్లు
ను, తనయెడ నీమూలముదోషములు లేకుండునట్లును [illegible]
చూచుకొనుచు, ముఖ్యస్నేహము నయ్యుం దలంపక తనయెడ
ననుమానము నొందియుండెనని లోలోనం బాగియు సరిసామం
తులకు నభయదానము చేసియు, మణిభూషణాదుల రహస్య
ముగ నంపియు భేదతంత్రమున నిపుణుండై (సమయము ననుస
రించి శత్రురాజ్యమును గైవశము చేసికొన నగు.)

తాండు స్వపక్షభీతి కలిగినప్పుడు శత్రురాజు [illegible] నేలు
చున్నరాజ్యమునం దర్ధభాగమైన వేండిన నిచ్చి [illegible]

గని క్షుద్రశ్రీ నొనరించుకొని, స్వపక్షభీతిని మాన్పుకొనందగు. ఏ మాన సహింభయమును (స్వపక్షమువారిచే గలుగు భయభీతి) యభి భయమును (సర్వభయములకంటె) మిక్కిలి బాధించును గదా!

హస్తపుండు స్వభుజాదక్షిణ హస్తస్వాస్థ్యమును వీడి తనర హస్తములను శత్రువులకు యిచ్చి యించుక తృప్తినొందును (గూఢచారులను) తలపోయ యతడు యనాధ స్త్రీసంఘమునందు నిర్భయముగఁ జరించు ప్రాణిష్ఠాంగుల తన సపరివారమంతయు నందు సంచరింపలేఁడేని రాజునకు రాజ్యాధిక్యము సుఖదాయకము కాకపోవుటయే కాక దుఃఖజనకమైనది యగును గదా.

భయపడి దగ్గఱకుఁ జేరని బలవంతుని ప్రయత్నపూర్వకముగ, బలవంతముచే దప్పింపక, తనకుఁ దానే వచ్చి కైవశమగునట్లు మత్స్యములవేటకాఁడు పెట్టుచేఁప గాలమును మ్రింగునట్లు ఉద్దేశముగఁ గూడుచుండు సమృద్ధిగ సూత్రమును విడుచుచుఁ జేయుచు మత్స్యమును బట్టుకొనినట్లు వశవర్చుట నీతిపరుండగువానికి లక్షణము.

దండంబున కార్యంబును, కోశమును బరీక్షింపకుండుటయు, శత్రువు సంధపడుట కవకాశమీయకుండఁ దిరుగఁబడుచుంటయు, విదేశరాజు తనకొసఁగిన సేవకుల నెన్ని, కనఁబడిన విదేశజునిఁ జెఱుపుటయు, ప్రతికూలుఁ డైనవానికిఁ దెలియునట్లాలోచన మొనరించుటయు, జనులయుపేక్షితిని దెలిసికొనియు వారితోఁ గూడి ప్రవర్తించుటయు, విశ్వాసనీయులను వేఱుపఱ

చుటయు, స్త్రీవ్యామోహముచే నాలోచింపనివారి సమయముల సాంగో సకు దగనవారి నుంచుకొనుటయు, నాలోచనములను బయల్పఱచి నవానిని శిక్షింపకే పోవుటయు, విని విచారింపక మదిగోము యని కనుకల్గి విచారింపకుండుటయు, ధూర్తుల మాటలను విను నేకరీతి ప్రజ యొనర్చుచుండుటయు, హీనులతోఁ గలిసి చేయుట యు, వ్యసన (సప్తవ్యసనములు) పరుఁడై యుండుటయు, చల ము కలిగియుండుటయు, రాజునకుఁ గూడదు.

దివ్యభూమ్యాకాశములనియెడు త్రివిధోత్పాతములు జనిం చిన యెడ నవనివిభుఁడు విశేషద్రవ్యమును వెచ్చించి బ్రాహ్మణు లను, దేవతలను, అగ్నిని, భక్తిబలిహోమాదుల చేసి శాంతి యొనర్చునది.

నృపుఁడు నుద్యోగులకు పోషుల కన్నోదకసంపదలు వృద్ధియగునట్లు చేయఁదగును. అందువలన నౌకరులమంచిచె డ్డలు దాఁగకపోవుటయే కాక, వారియందు మిత్రత్వమువలన నభివృద్ధిఁ జెందుధూర్తతాదులవలనఁ గలుగుచెడుపులింత యైనను లేక యుండును.

ధరణిపుఁ డెచ్చటికేని తాను స్వయముగఁ జనఁ దగదు. తనకు సహాయముగా నుండుట కొఱకని దూరఁ జేసి పంపఁదగు. అరి దుర్బలుచేఁ గీడ్పడఁడు కావున నేఁడంపుదారి యుద్ధభూసురగి ద్ధి లేక కొఱగాఁ డటుకావున నల్పకుచితస్వార్థి గలుగు నా పుఁడైన ద్విజాన్యునకు రాజు వస్తుసాధనసామగ్రి ననుదానభు

మును నాంద్రార కిచ్చి సుఖింపనగు.

తన రాజ్యముల యెల్లయెడలయందు వనములు వృక్షములను ద్రష్టవనంగా నాట పించి, స్వాతంత్ర్యమున నున్న యాగొల్లలమ్మలనవనమున జంతువుల నభ్యగ రక్షించి దస్యులచే బాధనొందకుండ సుఖింపనగు.

మృత్తిగోడలను సేయక గవిసి యుద్ధశిక్షాపరుల నొనరింపక సాంగముగ రాజ్యముల నేలుదనుకొనినయెడల దుర్మార్గులు మొదలంట నశింపక మానరెలన దున్నయముల జీవమౌను. కావున సర్వజనమముచేత నుపాయపానాదిదానములనిచ్చియు, నసాధ్యులైనకుల సర్వస్వముల వనములను సన్యసమ్మతిమీద గొల్లపునియు దండింపవలెను, గడిదేశములు నేల్లకొల్లగొట్టుచున్న వారు నశింపచ్చెదరు. వృద్ధ బాలన పోషణము దానికి బలుపురు చేయునపరాధములను శిక్షించుటగాని, యమసేవలశిక్షింపుటగాని, తలంచుట యయుక్తము.

ఏనుగులను, మంచియశ్వములను, మున్నగువానిని దెప్పగనారములు సందలిద్వీపాంతరపర్తకులకు నొసంగిన సమీపాయము గలుగ్రామములను, సస్యములనుండునట్లు ప్రోత్సహించి, వర్తకులకు బహుమానముల నిచ్చియు, మంచిసొం లిచ్చియు, మార్గశ్వాదులు రాజుతన శత్రువు నొందకయుండునట్లు చేసికొనుచు, వర్తకులను వైవశము చేసికొన సుఖించును. తనవారుగు రాజుల రాయబారులతో సమాలోచింపు కొలువున సరససల్లాపము లొనరించునది. కార్యఖడ్గనాదము లనుచరులకుం దెలియున

[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
లు సితి.

[illegible] [illegible] [illegible] [illegible]
నేగ మంత్రిమునకు [illegible] [illegible]. [illegible] [illegible]
ముస కుర్చి [illegible] [illegible] [illegible] [illegible]
నడగు. [illegible] [illegible] [illegible] [illegible]
నూడునది. [illegible] [illegible] [illegible], [illegible]
యు, తనవంశ [illegible] [illegible] [illegible] [illegible], గ
లిగి మునద్విజులను, [illegible] [illegible] [illegible] [illegible]
న్నగు నపూర్వసబ్ధవయమునను, [illegible] [illegible]
సుఖముగ నాటస్మమునందు నివసించుచు [illegible] [illegible]
గూర్చి, సామంతకోటికి నియమకాలమునుసారించి [illegible] భాగములను
నం దగ్గఱుండ భరము లోనఁగి. స్వయముగా [illegible] [illegible] [illegible]
దనుగుసటులఁ జూచుకొనుచు, పరిపాలిదాకరము [illegible]
భాండార మభివృద్ధి చేసికొనుచు, శ్రీ గాదిప్రదేశములను [illegible]
బరిశీలించి స్థితిగతుల నెఱిఁగి, (నీటికడ మాత్స్యభక్షణార్థము కొంగ) కద
లక యోగివలె నుండి చేపలఁ బట్టఁ జేరఁగనే (మింగుచుండు
బకమువలె సమయము చిక్కినతరుణమున) పరరాష్ట్రములఁ బరరా
ష్ట్రము నాక్రమించి, తనకును బ్రజలకు నలజడి లేకుండ ను
పాయమునఁ బగఱ నలయించు మనుజపతి యొక్కఁడే [illegible]
కొని నిద్రింపఁగలఁడు.

[illegible] నియమింపను, [illegible] నిషేధింపను, మంచిభ [illegible], [illegible], [illegible] మును, తన [illegible] కను, [illegible] యము కానేరదు. (అన గా [illegible] యము [illegible] జవాబ్దము చేయవలెను. అది యనవసర ము కాని, పూర్వ్యయము కాని కానేరదు.)

మనుజునకు శత్రుని నెడఁ బ్రతిజ్ఞావులు కూడవు. యుద్ధ [illegible] యున్నను [illegible] కప్పుడు కార్యసాఫల్య మొందు ను. [illegible] లస్య మగును. ఒకప్పుడు కష్టసాధ్య మగును. [illegible] కార్యవాదియు సమరశీలుఁడు నగుచుఁ బ్రతిజ్ఞాదికము లవసరము కావు.

ప్రా[illegible] యుద్ధమునకు దిగినయెడల శత్రుబల మె [illegible] కాబట్టి వారి కొకప్పు డు [illegible] కాని [illegible] కాని చేయరాదు. (కావున దారి [illegible] బగిదు.) సామాన్యమంత్రిసహిత మగు ప్రా [illegible] జ లని తెలియించుటఁ బొసఁగదు!

ఎప్పుడు [illegible] నృపతుల మనంబుల కొకటి రెండుమారులు [illegible] చెప్పినయెడల రాజు లాతని పిలువనం పించెదరు. [illegible] చనువునకే వాఁడు ధనాదికముల స్వీకరించి, [illegible], యసంగతకార్యములఁ జేయఁ జెప్ప సాహ సించును. కావున [illegible] వాలోచనములఁ జెప్పువాని వెలి [illegible] వానిచేఁ బరిశీలింపఁ జేయఁజను.

పొరుగురాజు బలహీనుఁడైన నెత్తిపోయి జయింపవలె యు. కానియెడల మైత్రియే పాటింపఁదగు. దూరమునఁ గల యెల్లలయం దుండురాజు తన కేమిప్రయోజనమున కుపయోగ పడును? (పడఁడు.) అట్టిదూరపువానితోఁ దనపొరుగురాజుశత్రు త్వము నొందియుండినఁ దనకే మేలు. తనయెల్లలఁగూడ నాతఁ డు రక్షించుచుండును కదా!

శత్రురాష్ట్ర దుర్గాదుల హరింప, పగఅవనితలు చేఁ జిక్కినయెడ వారికిఁ బుట్టినింటఁ గల్గుగౌరవము నిచ్చి యాదరిం చి బుజుప్రవర్తనమున మెలఁగు టుచితంబు. ఒకప్పుడు సంధి యగుంగావున నాశత్రువులచాయబారులకడఁ గఠినవాక్యము లా డక యుండునది.

హింసాకర్మము లొనరించునట్టియు, నిబిడవిషజలపరి పూరితమును, సతతవ్యాధిపీడితమును, తరుశైలనిబిడమై దుర్గమ మగునట్టియు, ధూర్తమ్లేచ్ఛదేశంబులకు మేరుతుల్యధనము కల్గిన ను జేఁదు పోక సైన్యము నంపి పోరుసలుపుట మేలు!

సంతసమున నున్నతరి నృపునకు మంచిమాటలఁ జెప్పి, స్వకార్యముల ముగించుకొనఁ గొలిచి, తాఱిన చెడినప్పుడు కప టి తొలఁగి పోవును. అట్టివారిని తెలిసికొనుటయందు నృపుఁడు నాఁజె మెఱుఁగుటయందు బచ్చుప్రవర్తించునటులఁ జరించునది. అభిజ్ఞులైనవారిని గలయఁజేసి సువర్ణాదిధాతువుల నెఱింగి, సువర్ణాదుల గ్రహించి ప్రజల కనుగుణముగ మితద్రవ్యాప

హారియై ప్రబలశత్రువుల ఔద్ధత్యమును దండించి వీటఁ బుచ్చి, ప్రేమగలహృదయంబున సమస్తమైనవారిని బోషింపవలయు. వర్ణభేదములయందలి తప్పునడవడుల నుడిపి యెల్లప్పుడును ద్విజులఁ గాపాడుచు, దుర్గములఁ బెంచి, మధ్యదేశగతారణ్యములఁబలుచఁ జేసి, ప్రతాపాభివృద్ధిగా నగరపరిశోధన మేమఱకరాజు(సాంగ) సప్తాంగరాజ్యమును, *వైద్యులను బిలిచి సప్తధాతువులఁ (నాడుల) దెలిసికొని, సువర్ణాదుల సేవించి, శరీరప్రకృతి కనుగుణమగు నల్పాన్నదోషములఁ దృప్తిఁజెంది, శరీరమునందు బలోద్రేకంబు కలుగకుండ మర్దనచే నడపి, శరీరమునఁ దైలములఁబూసికొని, శరీరమంతయుఁ బోషించి, శిరోజములవర్ణములయందలి దోషము లుడిపి, దంతముల యభివృద్ధి చూచుకొని, హస్తముష్ట్యాదుల బలియించి, యుదరాదులకొ) వ్యాణగించి పలుచఁ జేసి, శరీరపరిశోధనమునకు వక తేజమునఁ గాలుచు స్వాంగ (స్వశరీర) రాజ్యమును, సమముగ నృపతి యాయుష్యముఁ దగుటు నభివృద్ధి చేసికొనునది.

ప్రభాతసమయమున సుఖశయనమునడుగువారితోడను, వైద్యజ్యోతిష్కులైనద్విజులతోడను, జాముపొద్దెక్కిన వెనుకమంత్రిసామంతాదులతోడను, ద్రవ్యార్జనాధికారనియుక్తలగుకాయస్థ (శిష్టికరణము లనఁబడువారు పూర్వము కరణికవృత్తియందుండువారు.) గోష్ఠియందును, మధ్యాహ్నసమయమునం దంగమర్దనాదులు (ఒడలు నలుపుట) చేయువాల్లురతోడను, వంటల

వారు, పప్పుకూరలు వండువారు, మాంసములు [illegible] కాండ్రు) మున్నగువారిగోష్ఠియందును, [illegible] నంపు దేవతార్చన మొదలగునార్యధర్మాచరణ [illegible] గోష్ఠియందును, భుజించినపిమ్మట వేడుకచెలికాండ్రు) ([illegible] కాదులు) పౌరాణికులు, కవీశ్వరులు, మొదలగువారిగోష్ఠియందు ను, సాయంకాలమునందుఁ వేగులు, గాయకులుమున్నగువారి తోడను, రాత్రియందు నివ్రి మున్నగుకార్యములకుఁ [illegible] భార్యతోడను గోష్ఠి గలిగి మహీధవుండు మెలంగునది.

రాజునకు హితులు, హితాహితులు, సహాహితులు నను ముత్త్వర్గములననుచరు లుందురు. వారెవ్వరన:— వైద్యులు, జ్యో తిషకులు, విద్వజ్జనులు (పండితులు) కవీంద్రులు, పురోహితులు నగువీరు హితులు; ధనార్జనకృత్యముల నియోగింపఁబడిన వారు హితాహితులు (హితాహితములఁ గలిగియుండును.) [illegible] సరాజ్యమును తనవద్దనుండి సమయమునొంటఁ [illegible] వేచియుండువారు కేవల మహితులు; కావునఁ [illegible] వారివారివల్ల నట్లఁ జరించుట నృపునకు నీతియుక్తంబగు.

పాత్రుఁడైనవాని బాగుగఁ బరికించి, ([illegible] నందు) పనసపం [illegible] సారి దిగుమాం[illegible], [illegible] యుఁ బరు లాతని కిమ్మని సెప్పకయు [illegible] మునొంది విభ్రాంతినొందునటుల నాతని కిచ్చి ([illegible]) [illegible]

పితృదేవతాక్రియలయందుఁ బితృకర్మలై ధర్మసూక్ష్మజ్ఞు లగుటచేఁ బితృభక్తి గలవాఁడై వేదశాస్త్రజ్ఞులై, ఋజుప్రవర్తనముచే వృద్ధులై శాంతులైన యచ్యుతభక్తుల నభీష్టవస్తువులఁ దనిపి పితృదేవతా లూర్ధ్వలోకగతిఁ బొందునట్లొనర్చుట సముచితంబు.

బ్రాహ్మణసంరక్షణముకొఱకు దానమును, స్వరక్షణమునకై జ్ఞానమును (నని తెలిసికొని) యెల్లప్పుడును శ్రీమన్నారాయణునకు శరణు జొచ్చి "రాజ్యాంతే నరకమ్ ధ్రువమ్" అను లోకోక్తివలని భయమును వీడఁదలంచుట కంటె వేఱొకండు మార్గము మృగ్యము.

భార్యకుఁ బతిభక్తియు, స్త్రీపురుషులకు వావివరుసలును, యతికింద్రియనిగ్రహత్వమును, కొలఁదిజాతికి ద్విజానుసరణమును, పనికి మంచివాఁడై భృత్యుఁ డౌదవుటయు, రాజదండభయముననే సుమా!

చంపియు ధార్మికుండు, సతిఁ బొందియు బ్రహ్మచారి, బొంకియు సత్యశాలి, ఆరగించియు నుపవాసి, కేడించియు శూరుఁడుఁ జెందియు ధనియగుట నెఱిఁగి నృపుఁడు మనఁదగు *

(దుష్టులను జంపినను ధర్మము పోవదు; ఋతుకాలమున ధర్మచారిణిఁ బొందినను బ్రహ్మచర్యంబు చెడదు; పరులకు మే-

*(శాంతిపర్వము చతుర్థాశ్వాసము ఇంద్రప్రహ్లాదసంవాదప్రకారమును నకుఁ జైపద్యము 322 ని జూడనది.)

లోనరింపఁ బోయినను సత్యవిరుద్ధము కాదు; దినమున కిరుపూటు
లఁ గుడిచియు సదోపవాసియగు; గురుజనానుమతిఁ బారణమును
తిని సంప్రాప్త మైనయుద్ధము మానియు పరాక్రమ్యహీన డిందుప
డెను; సద్వ్యయ మొనరించి ధనహీనుఁ డయ్యె ననియే!; కా
వున నిట్టిధర్మసూక్ష్మములు లేఁ దెలియంగునది.)

తేనిప్పటిను నందుఁ గాపుర ముండువాఁడును, నానాభా
షల నెఱిఁగినవాఁడును, దేశాంతరవేగులఁ దెలిసినవాఁడును, చి
హ్నాలేశుఁడును, కోరినదానికంటె నధికధనము నొందనివాఁడు
నగువాఁడు వేఁగులవానివృత్తికిఁ బ్రవేశింపఁడు.

ఉపవాసాదికముల శరీరము కృశింపఁజేయుటవలనఁ గ
లుగుఫలములఁ బొత్తిఁవుండు ధనమిచ్చి సంపాదింప నగును;
ఏమనఁగా నాయాఋతువుల కనువగుమర్దన, స్నాన, భోజన, లే
పన, వస్త్రధారణ, పుష్పధారణాపరత నుండుపతి కుపవాసాది
కము లొనరింప వీలుండదు కదా!

అనేకరుచులఁ గూడియుండు నృపభోజన మపరాహ్ణము
నం గాని, లోఁగడుపు శుద్ధమైయుండునపుడు గాని, చేయఁదగు.
తమి భుజించినచోఁ నెపుడు పథ్యమై యుండును?

ధర్మార్థకామములనుత్రివర్గసంపాదనమున నృపుఁడు స
మదృష్టి నుంచినను, ధర్మ మధిక మగునెడ నితరచేలకుఁ బెట్టి
ననీరుకూడఁ గట్టతెగి వరి (ఊడ్పు=దంప=మాగాణి) చేనునఁ
బోయినప్పటివలె నృపుఁడు మఁదమంగఁ దగు.

భూపతి యెల్లప్పుడుఁ బ్రకాశాఢ్య మొకమంచివస్త్రమును ధరించుచు, వేషదర్పమునకుఁ బ్రతివారమున కనువగు రత్నభూషణముల ధరించుచుండవలయును.

రాజు రాజ్యము చేయుచుంటిని పాపమునుండి విముక్తుఁడ నగుట యెట్లని విచారింపఁ దగదు; వేదము లైనశక్తికి సాధ్యామగుకార్యంబులనే చేయుట శాసించును; కాని యశక్యములను శాసింపఁ జెప్పుట లేదు.

మనువు యమధర్మరాజాదులు చాలవఱకు దోషముల నెఱిఁగి, దండించిరి, ధర్మపరులనంబఱఁగిరి. ప్రజానాథుండు (బ్రహ్మ) ప్రజాపరిపాలనంబు పనిగా ననేకదేవతలయంశంబునఁ డన్ను బుట్టింప సృష్టుఁడు పుట్టెను. కావున వేదములు వాకొనుచున్న విరాట్టు, సమ్రాట్టు, మున్నగు నామంబులఁ బఱగు సురతుల్యుం డైన మూర్ధాభిషిక్తుండు, కష్టముల సహించి లోకమున కగుసలజడి తీర్చినంగాక జన్మంబు సఫలంబు కానేరదు; (సార్థకాభిధానుం డెట్లగు!)

„కేవల కర్మేంద్రియతృప్తికొఱకుఁ బాంథభార్యాసమూహముల బందీకృతులఁ గావించి, కొట్టి, యపహరించుటవలన సంపాదించినధనము గలదొంగలరాజులకుమాత్రముకాలముగడుపవచ్చు ఇంతలంపటత్వ మేల” యని యవనిని రక్షించుటయందు విముఖుఁడు కూడదు. ఏమనిన పూర్వము కృతయుగంబునఁ గృతవీర్యనం

ధనము సంపాదనస్త్రాసాదుడు తనవు పెనుంధవముచేత ధరించుట ను స్వేచ్ఛయైనను దేవ్వరికిని విస్తారిదైన తోంచి యున్నవి కల్ల కాలములలో [illegible] గానుసారంబుగ మిక్కిలి బహు రాజలోకంబునకు నిత్యంబు కాదు కదా! ఒక్క రాజలోకంబున కన నేల? ఇక్కాలంబునం దలి భూసురులకు నక్కాలంబునందలి భూమిదివిజాలకుం గలవ్రే యున్నదే? ఒక్క బాడబుండు (బ్రాహ్మణుండు=అగస్త్యుండు) కడలినీరుం గ్రొక్కం గొనడె! ఒక్క విప్రుండు (విశ్వామిత్రుం డు) బ్రహ్మసృష్టికిం బ్రతిసృష్టి యొనర్చె! ఒక బ్రాహ్మణుండు (వసి ష్ఠుం డను నోగముని వర్యుండు) బ్రహ్మదండముచేత బ్రహ్మాస్త్ర మును వారించె! ఇట్టి యనుష్ఠానంబు గూర్చులే [illegible] యోజనంబని [illegible] ఎవరికి విడువవచ్చునే! [illegible] ల కుపాసనీయులు కాకపోయిరే! [illegible] శక్తి కొలందిని [illegible] నిస్సందియము సుపేక్షింపక [illegible] లాచరింతురు, నశిత్యంబున [illegible] శీనాత్మమిాద ధారంపఁజేసి, యహంకృతి లేక, [illegible] ల్లు, [illegible] ద్ధులు సులభలభ్యంబు లగు! అది యట్లుండె. అట్లయిన ప్రభ త్వం బగు రాజు ధర్మంబునందె దృష్టియుంచి నడువవలయు. ని న్నాలాటి జన్మంబులు బహుజన్మసుకృతఫలంబు లె! త్రిలోకం బులును ధర్మప్రతిష్ఠితంబులు. కావున [illegible]

ఋషి, దేవ, పితృఋణములఁ దీర్చుచు సత్కార్యములఁ జేయుచుఁ దనసంతానులయం దుత్తమకీర్తి సందినవాఁడై రాజ్యపరిపాలనంబు సేయుట తేనికిఁ బరమధర్మంబు.

గద్య: ఇది శ్రీకృష్ణదేవ మహారాయకృతాము
క్తమాల్యదాంతర్గతయామునాచార్య
నీతిప్రకారంబునకు, శ్రీభారద్వా
జసగోత్రపవిత్రనరసింహామాత్య
ముత్యమాంబాకనిష్ఠ పుత్ర
వంగూరిసుబ్బారాయ
పరివర్తిత గ
ద్యము.

